# మహా బలాఢ్యులతో పోరాడడాన్ని గూర్చి గుర్తుంచుకొనవలసిన ఏడు సత్యాలు

## (1 సమూ. 17)

దావీదు గొల్యాతుల కథను తొలిసారిగా నీవు విన్నప్పుడు – అది ఎంత ఉల్లాసంగా ఉండిందో నీకు జ్ఞాపకం ఉందా? ఆ కథను ఒకవేళ అనేక సార్లు వినియుండవచ్చు. ఇక దానిమీద ఆసక్తి సన్నగిల్లి ఉండచ్చు. ఈ పాఠాన్ని ప్రశంసించడానికి ఈ కథను మొదట వింటున్నట్టుగా అనుకో. అది నీవు చేయగలవా? సరి. బైబిల్లో[1] ఎంతో సంచలనం కలిగించే అతి గొప్ప సాహస కృత్యాలలో ఒకటైన దానిని చదువుదాం.

1 సమూయేలు 17, ఇశ్రాయేలీయులు యుద్ధమందున్నప్పుడు ప్రారంభమౌతుంది. "ఫిలిష్తీయులు తమ సైన్యములను యుద్ధమునకు సమకూర్చిరి" (1 వ.). మధ్యధరా సముద్రమునుండి పాలస్తీనాకు ఫిలిష్తీయులు వచ్చి, తీర ప్రాంతంలో స్థావరాలను ఏర్పాటు చేసికొన్నారు. ఇశ్రాయేలీయులకు వారు పక్కలో ముల్లులా ఉండిపోయారు. ఇప్పుడు ఇశ్రాయేలీయులతో[2] వారు యుద్ధానికి వచ్చారు.

1 నుండి 3 వచనాలవరకు రంగం సిద్ధమైయుంది: రాజైన సౌలును అతని సైన్యం ఒక పర్వతంపైనను, ఫిలిష్తీయులు మరొక పర్వతంపైనను మోహరించియున్నారు. వారి మధ్య ఏలా అనే లోయ ఉంది.[3] ప్రతి ఉదయం, ఇరుపక్కల సైన్యం తన ఆయుధాలను ధరించి యుద్ధ ధ్వని చేస్తూ ఉండేది (17:20, 21). రెండు సైన్యాలు ఒకదానినొకటి దూషించుకుంటూ వుండేవి. అయితే ఎవడూ ముందుకు వచ్చినవాడు లేడు. చివరిగా, ఫిలిష్తీయులలోనుండి ఒక మహా బలశాలి ముందుకు వచ్చి, బలమైన, ఎత్తయిన వాని ఉనికిని ప్రదర్శించాడు: "గాతువాడైన గొల్యాతు అను శూరుడొకడు ఫిలిష్తీయుల దండులోనుండి బయలుదేరుచుండెను. అతడు ఆరుమూళ్లజేనెడు ఎత్తు మనిషి" (17:4). అది రమారమి తొమ్మిది అడుగుల ఆరు అంగుళాల ఎత్తు![4] క్రిందికి మీదికి ఏక చదరంగా సాధారణ వ్యక్తుల్లా ఉంటే మాత్రం ఆ ఎత్తుకు అతడు 600నుండి 700 పౌనుల బరువు ఉంటాడు![5] 600లకు పైగా కండలే, కొవ్వు కాదు. బాల్యంనుండి అతడు యుద్ధాభ్యాసము చేసినవాడు (17:33). అతడు యుద్ధమందు ఆరితేరినవాడు.

శిరస్త్రాణంతోపాటు పూర్తిగా కవచాన్ని ధరించాడు.[6] అతని "సర్వాంగకవచం"[7] 125నుండి 150 పౌనుల బరువు ఉండేది![8] తన చేతులే బల్లెమును, ఈటెయు[9] వెనుక తగిలించుకొని యున్నాడు. అతని ఈటె కర్ర నేతగాని కొయ్య అంత పెద్దది; మరియు అతని ఈటె కొన 15నుండి 20 పౌనుల బరువు గలది![10] (అతడు దాన్ని ఎవ్వరి మీదకు విసరనక్కరలేదు, దానిని శత్రువు నెత్తిమీద పడేస్తే చాలు!) అతని డాలు ఎంత పెద్దదంటే దాన్ని మోస్తూ

ఒకడు అతని ముందర పోయేవాడు.

గొల్యాతు ఏలా లోయలోనికి దిగి వచ్చి, "మీ మొనగాడిని పంపండి మేము దీన్ని తేల్చుకుంటాము" అన్నట్టు భీకరంగా కేక వేశాడు! అతడు తన సవాలును విసిరాడు: "అతడు నాతో పోట్లాడి నన్ను చంపగలిగినయెడల మేము మీకు దాసులమగుదుము; నేనతని జయించి చంపినయెడల మీరు మాకు దాసులై మాకు దాస్యము చేయుదురు" (17:9). దీనిని "మల్లయుద్ధం" అనే వారు, సైనిక తగవులను పరిష్కరించుకొనడానికి యిది సక్రమమైన పద్ధతిగా గుర్తించేవారు. అది తప్పు పద్ధతి ఏమీ కాదు. ఈసారి రెండు దేశాల మధ్య యుద్ధం తప్పనిసరియని తోచినప్పుడు, యిద్దరు నాయకులు దానిని తేల్చుకొని, తక్కిన మమ్ములను దానినుండి విడిపించండి!

11వ వచనం యిలా అంటుంది: "సౌలును ఇశ్రాయేలీయులందరును ఆ ఫిలిష్తీయుని మాటలు వినినప్పుడు బహు భీతులైరి." 16వ వచనం యిలా గుర్తిస్తుంది, "ఆ ఫిలిష్తీయుడు ఉదయముననుసాయంత్రముననుబయలుదేరుచు నలువది దినములు తన్ను తాను అగుపరచుకొనుచు వచ్చెను." గొల్యాతు ఏలా లోయలోనికి రోజుకు రెండు సార్లు దిగి వచ్చుచు తన సవాలును నలభై దినాలు చేశాడు. ఎనభై ఒకటవ మారు అతడు తన సవాలును చేయబోతున్నాడు.

తొమ్మిది అడుగుల ఆరు అంగుళాల మహా బలశూరుడు ... కాని మన జీవితాలలో కూడా యిలాటి జెయింట్స్ ఉంటారు, వారిని మనం ఎదుర్కొనవలసియుంటుంది, అవి మన జీవితం కొనసాగిస్తుండగా ఎదుర్కొనవలసిన సమస్యలు. అది (లీగల్) చట్ట పరమైన యుద్ధమే కావచ్చు, ఉద్యోగంలో నియమించుకొన్న అధికారితో యిబ్బందే కావచ్చు, ఒక చెడ్డ అలవాటే కావచ్చు, లోబరచుతున్న శోధనే కావచ్చు, చెడిపోయిన బాంధవ్యమే కావచ్చు. అది జనులతోనో లేక ఒత్తిడిలతోనో సంబంధం కలిగియున్నదై ఉండవచ్చు; అది భయభ్రాంతులు కలిగించేది అయ్యుండవచ్చు. ఇంతవరకు నీ జీవితంలో అలాటి మహా బలశూరుని ఎదుర్కోనట్టయితే, ఏదో ఒక సమయంలో నీవు వానిని ఎదుర్కోవలసి వస్తుందని నేను నీకు అభయమిస్తున్నాను.

నాకు మహా బలశూరునిగా కన్పించేది నీకు అలా కన్పించకపోవచ్చు, కాని అది అలాటిదే. నీకు మహా శూరుడులా కన్పించేది నాకు అలా కన్పించకపోవచ్చు, అయినప్పటికి అది నిజం. ప్రతి ఒక్కరు తమకు సంబంధించిన ప్రత్యేకమైన శోధనలతో సతమతమౌతూ ఉంటారు. మన జీవితంలో అనుదినము శోధనలను ఎదుర్కొంటూ ఉంటాం – అవి చాలా నిజమైనవి! ఇతరుల సమస్యలను తేలికగా అంచనా వేయరాదు!

మనమందరం మన సమస్యలను, మన పరిధిలో తిరిగే సవాళ్లను, మన మోకాళ్లు సడలిపోయే సమస్యలను ఎదుర్కొంటూ ఉంటాం. ప్రశ్నేమంటే, మన జీవితపు గొల్యాతులను మనం ఎలా ఓడించగలుగుతాం? ఇలాటి గొల్యాతులతో పోరాడడంలో మనకు విజయం కలిగించడానికి సహాయపడే ఏడు సత్యాలు 1 సమూయేలు 17లో కన్పిస్తాయి వాటిని మనం గుర్తుంచుకోవాలి.

# నీవు బొత్తిగా ఎదురుచూడనప్పుడు గొల్యాతులు ప్రత్యక్షమౌతారు (17:12-15, 17-23)

దావీదు బేత్లెహేములోని తన యింటివద్ద ఉండగా, అతని ముగ్గురు పెద్ద అన్నలు ఇశ్రాయేలు సైన్యంలో ఉన్నారు. ఫిలిష్తీయులతో యుద్ధం చేయడానికి వారు సౌలుతో కూడ వెళ్లారు. పెద్ద కుమారులు యుద్ధంలో చేరడం, చిన్న కుమారులు యింటివద్ద పనులు జరిగించుకొనడం ఆచారంగా ఉండేది. దావీదు, కుటుంబానికే శిశువు - పదిమందిలో కనిష్ఠుడు. అతడు నవ యౌవన దశలో ఉన్నాడు. యింకా ఇరవైయేండ్లు ఉండి ఉండకపోవచ్చు.[11] అతని కాలంలో ఎక్కువ భాగం గొర్రెలు కాచుకునే పొలాల్లోనే గడిచిపోయింది. రాజుకొరకు సితారా వాయించడానికి అప్పుడప్పుడు రాజనగరుకు వెళ్లుతూ ఉండేవాడు (17:15),[12] కాని రోజూ కార్యక్రమం గొర్రెలు కాయడమే.

ఒక రోజు యెష్షయి దావీదుతో, "మీ అన్నలు వెళ్లి యిప్పటికి నలభై దినములైనది, వారికి ఏమి సంభవించిందో నాకు తెలియదు. నీవు వెళ్లి వారి సంగతి విచారించు. ఈ ఆహార వస్తువులను వారికొరకు కొనిపోయి; తిరిగి వర్తమానం తీసికొని రమ్మని" చెప్పాడు. బేత్లెహేము పది పదిహేను మైళ్ల దూరం ఉంటుంది. నెలకుపైగా వారి ముగ్గురి సహోదరులనుండి కుటుంబానికి ఎలాటి సమాచారమూ లేదు. "వారిని గూర్చిన సమాచారము" (17:18) అంటే ఆది భాషలో "వారి ఆనవాలు" అని అర్థం (KJV చూడు). వారు బాగుగనే ఉన్నారనే ఒక గురుతు దావీదు తీసికొని రావలసియుంది. "దావీదు ఉదయమున లేచి ఒక కాపరికి గొఱ్ఱెలను అప్పగించి ఆ వస్తువులను తీసికొని యెష్షయి తనకిచ్చిన ఆజ్ఞచొప్పున ప్రయాణమై పోయెను" (17:20).

దావీదు ఏలా లోయలోనికి వెళ్లుచుండగా, గొల్యాతును ఎదుర్కోవలసి వస్తుందనే ఊహ ఏమాత్రం లేదు. తక్కిన రోజులవలెనే ఆ ఉదయం తెల్లవారింది. అతడు తన సహోదరులను చూడబోతాడని చాల సంతోషంగా ఉన్నాడు - అతనికి ఏమి జరుగ బోతుందో తెలియదు, గొల్యాతును ఎదుర్కొబోయే ఆలోచనయే లేదు.

గొల్యాతులు నీ జీవితంలో ప్రత్యక్షమయ్యే దినాలు తక్కిన దినాలవలెనే ప్రారంభ మౌతాయి. నీవు నిద్ర మేలుకొంటావు. మామూలు పనులు చేస్తావు. అది మంచి దినంగా ఉండవచ్చు. పోష్టులో ఒక ఉత్తరం రావచ్చు, ఒక టెలిగ్రాం రావచ్చు ... లేక టెలిఫోన్ మ్రోగవచ్చు ... లేక ఎవరైనా రావచ్చు. ఒకవేళ నీవు ఉద్యోగం చేస్తున్న ఆఫీసు అధికారి నిన్ను పిలువవచ్చు .... వైద్య సమస్యనుబట్టి డాక్టరును చూడ వెళ్లవచ్చు .... లేక "మనం మాట్లాడుకోవాలి" అని మీ జతలో ఒకరు అనవచ్చు. అక్కడ గొల్యాతు తిరుగుతుంటాడు.

దావీదు ఏలా లోయను సమీపించినప్పుడు, ఆహార వస్తువులను ఒకనితో ఉంచి, తన సహోదరులు ఎలా ఉన్నారో చూడవెళ్లాడు. అతడు వారితో మాట్లాడుతుండగా, "గాతు ఫిలిష్తీయుడైన గొల్యాతు అను శూరుడు ఫిలిష్తీయుల సైన్యములోనుండి వచ్చి పై చెప్పిన మాటల చొప్పున పలుకగా దావీదు వినెను" (17:23). ఆ మాటలు 10వ

వచనంలో యిలా కన్పిస్తాయి: "ఈ దినమున నేను ఇశ్రాయేలీయుల సైన్యములను తిరస్కరించుచున్నాను. ఒకని నియమించిన యెడల వాడును నేనును పోట్లాడుదుము." గొల్యాతు స్వరములో ఉన్న వ్యంగ్యాన్ని ఊహించు: "ఇప్పటికి నేనిక్కడ నలభై రోజులుగా ఉన్నాను! నేను ఈ సవాలు చేస్తుంది ఎనభై ఒకటవ సారి! నన్ను ఎదుర్కొనడానికి ఇశ్రాయేలీయులలో ఎవనికి గుండె లేదా?"

23వ వచనం గమనించు, "గొల్యాతు పలుకులను దావీదు విన్నాడు." గొల్యాతు తన జీవితంలోనికి వచ్చాడన్న వాస్తవాన్ని తోసివెయ్యలేకపోయాడు, ఇది గుర్తుంచుకో; నేడో రేపో నీవు నీ గొల్యాతును ఎదుర్కొంటావు.

## విశ్వాసంతోగాని భయముతోగాని నీవు గొల్యాతులను ఎదుర్కోవచ్చు (17:24-27)

సైనికుల భయానికిని, దావీదు విశ్వాసానికిని గల వ్యత్యాసాన్ని మన లేఖన భాగము చూపుతుంది. 11వ వచనం యిలా గుర్తిస్తుంది: "సౌలును ఇశ్రాయేలీయులందరును ఆ ఫిలిష్తీయుని మాటలు వినినప్పుడు బహు భీతులైరి." 24వ వచనం యిలా చెప్తుతుంది: "ఇశ్రాయేలీయులందరు ఆ మనుష్యుని చూచి మిక్కిలి భయపడి వానియెదుటనుండి పారిపోయారు."

దావీదు తన సహోదరులతో మాట్లాడుచుండగా, గొల్యాతు వచ్చి తన సవాలును విసిరాడు. దావీదు తన చెవులను నమ్మలేకపోయాడు! "ఆ ఫిలిష్తీయుడు చెప్పిన సంగతి నీవు విన్నావా?!" ఎవడూ జవాబు చెప్పలేదు. దావీదు చుట్టూ తిరిగి చూచాడు – అతడొక్కడే మిగిలిపోయాడు. మిగిలినవారందరూ భద్రంగా అతనికి ఏభై అడుగులు వెనుకవైపు నిలిచారు. "ఇశ్రాయేలీయులందరు ఆ గొల్యాతును చూచినప్పుడు భీతులయ్యారు."

సైనికులు గుమి కూడియున్న చోటునకు దావీదు వెళ్లినప్పుడు, వారు ఆ పరిస్థితిని గూర్చి మాట్లాడుకొంటూ ఉన్నారు. గొల్యాతుతో పోరాడడానికి ఎవడును ముందుకు రానందున, సౌలు "ఆ గిన్నెలో తీపి నింపాడు." "ఆ ఫిలిష్తీయుని ఎవడు చంపినాసరే, నేను అతనిని ధనవంతునిగా చేస్తాను. నా కుమార్తెను అతనికి భార్యగా చేస్తాను,[13] అతని తండ్రి యింటిని స్వతంత్రంగా చేస్తాను" – అంటే, పన్నులనుండి, ప్రభుత్వపు సేవలనుండి స్వతంత్రులనుగా చేస్తాను, అని సౌలు వాగ్దానం చేశాడు.

మనం కొద్దిసేపాగి ఈ ప్రశ్నను అడుగుదాం: ఇశ్రాయేలీయుల పక్షంగా లైనులో ఉన్న సైనికులందరిలో, ఆ గొల్యాతుతో యుద్ధం చేయడానికి తార్కికంగా ఎవడు ఏర్పాటయ్యాడు? వారిలో అందరికంటె ఎత్తయినవాడు – గొల్యాతు ఎత్తుకు సమ ధీటి ఎవడు? సౌలే[14] అయితే సౌలు భయపడ్డాడు[15] అందువలన ఈ విధంగా ప్రేరేపించాడు.

ఆకర్షణీయమైన ప్రకటనలన్నీ దావీదు తలకెక్కలేదు. దేవుని నామమునకు దూషణ కలిగినందున దావీదు కలవరపడ్డాడు. బహుమానములయందు దావీదుకు లక్ష్యంలేదు; కాని తన దేవుని ఘనతయందు అతడు అక్కరగలవాడైయున్నాడు. 26వ వచనం చివరలో

దావీదు పలుకులను గమనించు: "జీవముగల దేవుని సైన్యములను తిరస్కరించుటకు ఈ సున్నతి లేని ఫిలిష్తీయుడు ఎంతటి వాడు?"

దావీదు హృదయం మనకందరికి కావాలి! ప్రతిరోజు దేవుని నామము దూషింప బడడం మనం వింటునే ఉంటాం – మనం దానికి అలవాటు పడతాము. మనం కఠినులమై, దానిని గూర్చి మనం ఆలోచన చేయం. దావీదుకు కోపం వచ్చింది! వారు సజీవుడగు దేవుని అవమానం చేస్తున్నారు. "దాన్ని గూర్చి ఎవ్వరూ ఏమీ చేయరేమి?!"

గొల్యాతులు మన జీవితంలోనికి వచ్చినప్పుడు, మనం భీతులం కావచ్చు, లేదా దేవునియందలి విశ్వాసముతో వారిని మనం ఎదుర్కోవచ్చు. వారికి మనం లోబడవచ్చు, లేదా దేవుని నామన్ని బలపరచడానికి వారిచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకోవచ్చు.

## నిన్ను నిరాశపరచడానికి ఎల్లప్పుడు ఎవరో ఉంటారు (17:28-33)

ఒక వ్యక్తి జీవితంలో సమస్యలు ఉన్నప్పుడు తన చుట్టునున్న ప్రతివాడు ప్రోత్సహించేవాడుగా, సహాయకారిగా, బలపరచేవాడుగా ఉండాలని మనం ఆలోచిస్తాం – అయితే అది అలా ఉండదు, దానికి బదులు, "నీవు దానిని చేయలేవు. దానికి కావలసింది నీ యొద్దలేదు, నీవు దాన్ని వదులుకోవచ్చు"ననే మాటలు వినిపిస్తాయి.

గొల్యాతుతో పోరాడవలసి వచ్చినప్పుడు, దావీదు తండ్రి యింతకుముందే, "నీవు చాల చిన్నవాడవు" అని అన్నాడు. పెద్ద కుమారులను యెష్షయి యుద్ధానికి పంపాడు గాని, దావీదును పంపలేదు.

దావీదు అన్న "నీకు అసలు అనుభవమే లేదు" అని అన్నాడు.

> అతడు వారితో మాటలాడునది అతని పెద్దన్నయగు ఏలియాబునకు వినబడగా ఏలియాబునకు దావీదు మీద కోపమువచ్చి అతనితో – నీవిక్కడి కెందుకు వచ్చితివి?[16] అరణ్యములోని ఆ చిన్న గొఱ్ఱెమందను ఎవరి వశము చేసితివి? నీ గర్వమును నీ హృదయపు చెడుతనమును నేనెరుగుదును; యుద్ధము చూచుటకే గదా నీవు వచ్చితివనెను (17:28).

ఏలియాబు ఎవడో గుర్తుంచుకో. తరువాతి రాజును సమూయేలు అభిషేకింప బోయినప్పుడు, తన యెదుటికి వచ్చినవారిలో అతడు మొదటివాడు. "అతడే!"నని సమూయేలు యోచించుచుండగా, "అతడు కాడు, నరుడు చూచినట్టు నేను చూడను, నేను హృదయాన్ని చూస్తాను" అని దేవుడు[17] సమూయేలునకు సెలవిచ్చాడు. తన కనిష్ట సహోదరుడైన దావీదు కొమ్ములోని తైలము తలమీద పోయబడినవాడై అభిషేకింపబడడం ప్రక్కనే నిలిచి చూడవలసి వచ్చింది. అసూయ అతణ్ణి కమ్మింది. దావీదు ఉద్దేశాలను, దావీదు పనిని, దావీదు హృదయాన్ని అతడు అవమానపరచాడు.

తన అన్నతో తగవు పెట్టుకొనడం దావీదుకు సహజమైన ప్రతి క్రియగా ఉండేది.

నీకు అన్నదమ్ములు అక్కచెల్లెండ్రు ఉన్నారా? వారితో నీవెప్పుడైనా తగవులు పడ్డావా? దావీదు మనవంటివాడైయున్నట్టయితే, ఏలియాబుతో గుద్దులాటకు వచ్చియుండేవాడే. గొల్యాతులను మనం ఎదుర్కొన్నప్పుడు జరిగే సంభవాలు అలాటివే. గొల్యాతులతో పోరాడడానికి బదులు మనం జనులతో పోరాడుతూ ఉంటాం. మనం విచారిస్తూ గొల్యాతులను ఓడించడానికి మన బలాన్ని ఉపయోగించడానికి బదులు మన చుట్టునున్న వారి మీద దానిని చూపుతూ ఉంటాం.

దావీదు, తన అన్నతో జగడాన్ని పెంచుకొనడానికి నిరాకరించాడు. "ఆ విధంగా ఎందుకు మాట్లాడతావు? నేనేమీ తప్పు చేయలేదే"[18] అన్నట్టు అతడు జవాబిచ్చాడు. అతడు అటు తిరిగి మరొకనితో మాట్లాడాడు. క్రింద లోయలో గొల్యాతు నిలిచియుండగా, అతడు శిబిరంలో తగవులాటకు పోడు.[19]

దావీదు చేస్తున్న విచారణలు సౌలు చెవిని పడ్డాయి, సౌలు దావీదును పిలిపించాడు. రాజుతో దావీదు యిలా అన్నాడు. "–ఈ ఫిలిష్తీయునిబట్టి యెవరిమనస్సును క్రుంగ నిమిత్తము లేదు. మీ దాసుడనైన నేను వానితో పోట్లాడుదును" (17:32).

ఇప్పుడు సౌలు దావీదును నిరుత్సాహపరచ ప్రయత్నించాడు. "–ఈ ఫిలిష్తీయుని ఎదుర్కొని వానితో పోట్లాడుటకు నీకు బలము చాలదు; నీవు బాలుడవు, వాడు బాల్యమునుండి యుద్ధాభ్యాసము చేసినవాడని" సౌలు దావీదుతో అన్నాడు (17:33).[20] "అసలు నీకు యుద్ధమంటే ఏమి తెలుసు? నీవు కేవలం గొర్రెలను మేపుకునే కుర్రాడివి. మరోవైపు ఆ గొల్యాతైతే బాల్యంనుండి యుద్ధాభ్యాసంలో ఆరితేరినవాడు. లేదు, నీవు పూర్తిగా అనుభవం లేనివాడవు" అనే భావన అందులో వ్యక్తపరచబడింది.

గొల్యాతుతో జరుగనైయున్న యుద్ధంలో ప్రతి ఒక్కరు ఆ యువకుని నిరుత్సాహపరచాలనుకున్నవాళ్ళే. కొంతసేపు తరువాత, ఆ గొల్యాతు సహితం, "నీవు చాల చిన్నవాడవు, చాల బలహీనుడవు, నీవు చాలిన ఆయుధ సామాగ్రి లేనివాడవు!" అన్నట్టు మాట్లాడాడు (17:42, 43 చూడు).

నీవు నీ గొల్యాతును ఎదుర్కొనే సమయంలో, నిరాశాజనకమైన మాటలను నీవు వింటావు. (తన తండ్రి, తన అన్నచేత దావీదు నిరుత్సాహపరచబడినట్టు) అట్టివి నీ కుటుంబంలోనుండే రావచ్చు. స్నేహితుడుగా నీవు భావించిన వానినుండి కూడా ఆ పని జరుగవచ్చు (అప్పుడప్పుడు దావీదు సౌలుకు సితారా వాయిస్తున్నాడన్న విషయం గుర్తుంచుకో). అవి నీవంటే యిష్టపడని (గొల్యాతువంటి) వానినుండి కూడా కలుగవచ్చు. అలాటివి వస్తాయని మాత్రం నీవు ఎదురు చూడవచ్చు. వాటికొరకు నీ మనస్సు సిద్ధపరచుకో, "నీవు చేయలేవు" అని జనులు నీతో చెప్పినప్పుడు ఆశ్చర్యపడకు.

## నీ గొల్యాతులను నీవు ఎదుర్కొనకముందు నీవు సిద్ధపడాలి (17:34-37)

"సమస్య వచ్చేవరకు ఆగుతాను, అప్పుడు నేను ఎదుర్కొంటానని" నీవు అనుకుంటే మాత్రం, గొల్యాతులా నీవు వెనక్కి పడిపోయేలా అంతం కావచ్చు. నీ గొల్యాతులను నీవు

ఎదుర్కొనక మునుపే సిద్ధపడియుండాలి.

తొలుత తన మందను కాయుచున్నప్పుడే సింహాన్ని, ఎలుగుబంటిని ఎదుర్కొనడం చేత, గొల్యాతును ఎదుర్కొనడానికి దావీదు సిద్ధపడియున్నాడు. సౌలు దావీదును నిరుత్సాహపరచజూచినప్పుడు, దావీదు అతనికి యిలా బదులిచ్చాడు,

> –మీ దాసుడనైన నేను నా తండ్రియొక్క గొఱ్ఱెలను కాయుచుండ సింహమును ఎలుగుబంటియును వచ్చి మందలోనుండి ఒక గొఱ్ఱెపిల్లను ఎత్తికొని పోవుచుండగ, నేను దానిని తరిమి చంపి దాని నోటనుండి ఆ గొఱ్ఱెపిల్లను విడిపించితిని; అది నా మీదికి రాగా దాని గడ్డము పట్టుకొని దానిని కొట్టి చంపితిని. మీ దాసుడనైన నేను ఆ సింహమును ఎలుగుబంటిని చంపితినే, జీవముగల దేవుని సైన్యములను తిరస్కరించిన యీ సున్నతిలేని ఫిలిష్తీయుడు వాటిలో ఒకదానివలె అగుననియు ... (17:34–36).

దావీదు గొల్యాతుతో యుద్ధానికి సిద్ధపడలేదు, కాని పచ్చిక బయలులలో ఆ పనిని చేసాడు. వాస్తవంగా, సింహములను, ఎలుగుబంటులను అతడు ఎదుర్కోనవసరం లేదు. అతడు పారిపోయాడనుకో, గొర్రెలు తప్ప ఆ సంగతి ఎవరూ ఎరిగియుండరు – అవి ఎలాగూ చెప్పలేవు. ఈ దుష్ట మృగాలను ఎదుర్కొన్నందుకు అపాయకరమైన పనికి అధికంగా ఏమీ రాదు. పది గంటల వార్తల్లో "ఈ దినపు హీరో" అంటూ అతని బొమ్మ బయటికి రాదు. గొర్రెల్లోనుండి "వందనాలు" అనే వర్తమానం కూడా రాదు. (గొర్రెలేమో ఆనందించి జయధ్వనులు చేసినవి కావు!)

జీవిత సమస్యలను ఎదుర్కొనడానికి సిద్ధపాటు లోపలినుండే రావాలి. చిన్న గొల్యాతులను ఎదుర్కొనుట ద్వారా నీ జీవితంలో పెద్ద గొల్యాతులను ఎదుర్కొనడానికి నీవు సిద్ధపడాలి. నీ జీవితంలో ఎదురయ్యే చిన్న సమస్యలను అలక్ష్యం చేయకుండ, దేవుని సహాయంతో వాటిని ఎదుర్కొని వాటిని పరిష్కరించుకొనుట ద్వారా పెద్ద సమస్యలను ఎదుర్కొనడానికి సిద్ధపడు.

గొల్యాతును ఎదుర్కొనడంలో దావీదుకు గల అతి ముఖ్యమైన సిద్ధపాటు దేవునితో తన బాంధవ్యాన్ని పెంచుకొనడంలోనే ఉంది. సింహాన్ని ఎలుగుబంటిని సంహరించడంలో అతడు ఆ ఘనతను ఎవరికి ఆరోపించాడో గమనించు: "సింహముయొక్క బలము నుండియు, ఎలుగుబంటియొక్క బలమునుండియు నన్ను రక్షించిన యెహోవా ఈ ఫిలిష్తీయుని చేతిలోనుండి కూడను నన్ను విడిపించుననియు" చెప్పాడు (17:37ఎ). దావీదు దేవునియందు విశ్వాసముంచినవాడు! "లోకమును జయించిన విజయము మన విశ్వాసమే" (1 యోహాను 5:4).

సౌలు సైన్యములోని జనులకు లేని విశ్వాసం ఈ నవ యువకుడు ఎలా పెంపొందించుకోగలిగాడు? సౌలును, అతని సహోదరులును ఏ విధంగా విశ్వాసాన్ని పెంచుకోగలిగే వారో అదే విధంగా అతడు తన విశ్వాసాన్ని పెంచుకోగలిగాడు, మనం కూడా అలాగే పెంచుకోగలం. దేవుని, దేవుని వాక్యాన్ని అతడు ధ్యానించేవాడు.[21] – దేవుడు అతనికి ప్రసాదించిన విజయములన్నిటిలో యిలాగే జరిగింది.

మన సమస్య ఏమంటే – దేన్ని జ్ఞాపకం పెట్టుకోవాలో దాన్ని మరచిపోతాం, దేన్ని మరచిపోవాలో దాన్ని జ్ఞాపకముంచుకుంటాం. మన పతనాలను జ్ఞాపకముంచుకుంటాం, దేవుడు మన కనుగ్రహించిన విజయాలను మరచిపోతాం. సి. హెచ్. స్పర్జన్ యిలా గుర్తించాడు, "మన ఉపకారాలను దుమ్ములా రాస్తాం, మన గాయాలను చలువరాతిలో చెక్కుతాం.... బాధలను ఇత్తడి మీద రాస్తాం, దేవుడు ప్రసాదించిన విడుదలలను నీళ్లమీద రాస్తాం."[22] గత పతనములమీద బ్రతికే దానికంటె, మన సమస్యలను పరిష్కరించు కొనడంలో దేవుడు ఎలా సహాయం చేస్తూ వచ్చాడో దానియందు మనమున్నట్టయితే, ఆహ్వానింపబడకుండగనే గొల్యాతులు మన జీవితంలో ఎదురైనప్పుడు వారి నెదుర్కొనడానికి మనం సిద్ధంగా ఉంటాం.

## చేయగలిగినంత శ్రేష్ఠంగా సిద్ధపడి ఆ పైన దేవునిమీద ఆధారపడు (17:37-47)

సౌలుకు గత్యంతరం లేదు; నిరాశపడినవాడై గొల్యాతుతో యుద్ధం చేసేందుకు ఆ బాలుణ్ణి,[23] నియమించడంలో మరే కారణాన్ని ఆలోచించలేకపోయాడు. సౌలు దావీదుతో, "వెళ్లుము, దేవుడు నీకు తోడైయుండును గాక" అన్నట్టు పలికాడు (17:37బి). విశ్వాసము[24] యొక్క భాషను రాజు ఎరిగినవాడై అతనికి విజయము ప్రసాదించునని సౌలు నిజముగా నమ్మియున్నట్టయితే, సౌలు తానే యుద్ధ భూమిలోనికి దిగియుండేవాడే!

తన చుట్టునున్నవారికి లేని విశ్వాసము లేక నమ్మిక దావీదుకు ఉన్నదనే వాస్తవాన్ని మనం అంగీకరించకుండా ఉండలేం. మూడు సంగతులనుబట్టి దావీదుకు అట్టి నమ్మిక ఉంది. మొదటిది, తనకున్న (ట్రయినింగ్)[25] తర్ఫీదునుబట్టి అతనికా నమ్మిక ఉంది. ఇది 17:38, 39లో తెలుపబడింది.

సౌలు దావీదునకు తన కవచాన్ని తొడిగించిన హాస్యపు దృశ్యం ఈ వచనాల్లో ఉంది. తన సొంత కవచాన్ని సౌలు దావీదునకు ఎందుకు ధరింపజేశాడో నాకు తెలియదు. ఘనతలో కొంత సౌలు పంచుకోవాలని నిరీక్షించాడో ఏమో ("ఎలుగుబంటిని అతడు నా తుపాకీతో కాల్చాడు" అన్నట్టు). దానికి కారణమేమైయున్నా,[26] దావీదు కవచం ధరించాడు – శిరస్త్రాణం, కత్తి, తదితరములను తీసుకున్నాడు. ఆ తరువాత లేఖన భాగం యిలా అంది, "వెళ్లకలిగినది లేనిది చూచుకొనిన తరువాత" (17:39ఎ)[27] దావీదు 34 సైజు అనుకో, సౌలేమో 48 పొడవు! యుద్ధం చేసే సంగతి అలా ఉంచు, కనీసం అతడు నడువలేకపోయాడు! గనుక "–ఇవి నాకు వాడుకలేదు, వీటితో నేను వెళ్లలేనని సౌలుతో చెప్పి వాటిని తీసివేశాడు" (17:39బి).

మరో విధంగా చెప్పాలంటే, "నేను ఎరిగిన దానితోనే నేను నిలువబోతాను" అని అతడన్నాడు. తాను ఎరిగిన దానియందు తనకు నమ్మికయుంది, గతంలో తనను ఆదుకొనినదే నేడు ఆదుకుంటుంది. అదేమి? వడిసెల తిప్పగలడు, దానితో రాతిని విసరగలడు. తన తర్ఫీదునందు అతనికి నమ్మకముంది.

తన పరికరములయందు దావీదుకు నమ్మికయుంది. అతని బలమైన ఆయుధాలలో

ఒకటి అక్కర లేనట్టుంది: అది అతని దుడ్డుకర్ర[28] –సింహాన్ని ఎలుగుబంటిని చంపడంలో అతడు ఉపయోగించుకొన్న బరువైన కర్ర (17:35).[29] అయినప్పటికి, అతనికి తన వడిసెల ఉంది (17:40).

"వడిసెల" అనేదాన్ని నీవు ఎరిగియుండవచ్చు. రెండు పొడవు రబ్బరుల తాళ్ళ మధ్య, ఒక పాత బూటులోని లోపలి గొట్టం కట్టబడేది. నేను చిన్నవాడనైనప్పుడు మేము చేస్తూ ఉండేవారం. దావీదు చేతిలో ఉన్నది అలాటిది కాదు. దావీదుయొక్క వడిసెల యిరువైపుల పొడవైన తోలు దట్టివంటి దానిమధ్య తోలు ఆ రెండింటిని కలుపుతూ ఉంటుంది. వడిసెలను ఉపయోగించడానికి రాయి దాని అమరికలో ఉంచి, దాని రెండు కొనలను "చేతిలో ఉంచుకోవాలి" అప్పుడు దానిని గిరగిర తిప్పి రాతిని వదలాలి. నేను చిన్నవాడనైయున్నప్పుడు, ఆయా సందర్భంలో షూ టంగ్‌తోను, షూ లేసులతోను నేను స్లింగ్ తయారు చేసేవాడను. ఆ టంగ్‌లో ఉంచి చిన్న రాళ్లను విసరడానికి ప్రయత్నించే వాడను. మరొక దిక్కుకు అది వెళ్లనట్టయితే, ఆ రాయి గురివైపుకు వెళ్లేది. మా తల్లి నన్ను అదమాయించేవరకు నేను అనేక వస్తువులను పగులగొట్టేవాడను. అది ఎక్కువగా ఉపయోగించే ఆయుధం కాదు!

ఏదియెలాగున్నా, అతి సామాన్యమైన ఆ ఆయుధాన్ని కొందరు చాలా సరిగ్గా ఉపయోగించేవారు. న్యాయాధి. 20:15, 16లో "బెన్యామీనీయులలో, ఏడువందలమంది యెడమచేత వాటముగలవారు. వీరిలో ప్రతివాడును గురి ఉంచబడిన తల వెండ్రుక మీదికి వడిసెలరాయి తప్పక విసరగలవాడు"! రాయ్ ఆస్‌బర్న్ ఒకసారి పాలస్తీనాను సందర్శిస్తున్నాడు.[30] మేకలను మేపే ఒక యువకుడు కొండ చరియ నీడను కూర్చుండి, తన మేకలను ఒక వంద అడుగుల దూరంలో నిలిపాడట. తన వడిసెలతో ఆ యువకుడు తన మేకలను మళ్లిస్తున్నాడట. మేక దూరంగా వెళ్తే, తన వడిసెలతో దాని ముందుకు రాయి విసిరి మందలోనికి చేరేలా దాన్ని అదలిస్తున్నాడట. రాయ్ ఆ యువకుని చెంతకు వెళ్లి, కొంత దూరంలో ఒక అంజూరపు చెట్టును చూపి, దాన్ని కొట్టగలడేమో ఆ యువకుని అడిగాడట. తన వడిసెలలో ఒక రాయిపెట్టి, వేగంగా గిరా గిరా స్పష్టంగా కనబడకుండేంత తిప్పి, ఆ రాతిని వదిలాడట – అది వెళ్లి చెట్టు మొద్దులో దూరిపోయిందట.

దావీదు అలాటి నైపుణ్యాన్నే సంపాదించినట్టున్నాడు. "తన కఱ్ఱ చేత పట్టుకొని యేటి లోయలోనుండి అయిదు నున్నని[31] రాళ్లను ఏరుకొని తనయొద్దనున్న చిక్కములో నుంచుకొని ..." (17:40ఎ), తన చేతికర్ర పట్టుకొని దావీదు కొండదిగి వెళ్లాడు – ఆ కర్ర నడకకు ఉపయోగించే కర్రయే, ఆయుధం కాదు. ఆ లోయ మధ్యనున్న సెలఏరు వద్దకు వచ్చినప్పుడు, అయిదు గుండ్రని రాళ్లను ఏరుకున్నాడు చేతికందిన మొదటి అయిదు రాళ్లను కాకుండ, అతడు వాటిలో ఏరుకున్న సంగతిని గుర్తించు. ఒక రాతిని తీసికొన్నాడు. "కాదు, యిది పని చేయదు" అని దాన్ని ప్రక్కకు విసిరివేశాడు. అతడు మరొక దానిని పట్టుకొన్నాడు. "ఇది పనిచేయవచ్చు." దాన్ని ఉంచుకొని, అలాటివి యింకా తక్కినవాటిని తీసికొన్నాడు. నిజంగా అతనికి కావలసినవి అవే. అతని దగ్గర గొర్రెలవాడి చిక్కం ఉంది. సాధారణంగా దానిలో తన భోజనాన్ని తీసికొని వెళ్లతాడు, ఈ రోజైతే, దానిలో తన అయిదు రాళ్లను వేసికొని, గొల్యాతుతో పోరుకు సిద్ధంగా

ఉన్నాడు.

ఇరు పక్షాల ఉన్న సైన్యాల కన్నులు, సెలఏరు ఒడ్డున[32] రాళ్లను ఏరుకొంటున్న ఆ చిన్నవాని మీద నిలిచాయి. ఈ సంఘర్షణలో తేడాను గురించి ప్రజల భావాలను నీవు ఊహించగలవా? నున్నని తన అయిదు రాళ్లతో అతడు గొల్యాతు ఎదుటికి వెళ్లినప్పుడు, తన పక్షంపట్ల పోరాడి నిలబెట్టుకొనేవాని అప్రమాణపు నడకను గూర్చి ఏమనుకుంటారు?

దావీదు ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాడు, అయితే అది తన పరికరములయందో లేక తన తర్ఫీదుయందో ఉన్న నమ్మకాన్నిబట్టికాదు. తన విశ్వాసాన్ని బట్టి ప్రాథమికంగా అతడు నమ్మిక కలిగియున్నాడు. అతడు తన దేవునిమీద ఆనుకున్నాడు.

బరిలోనికి దిగిన వారిద్దరి మధ్యగల తేడాలను గురించి 40, 41 వచనాల్లో యివ్వబడింది: దావీదు, "వడిసెల చేత పట్టుకొని ఆ ఫిలిష్తీయుని చేరువకు పోయెను. డాలు మోయువాడు తనకు ముందు నడువగా ఆ ఫిలిష్తీయుడు బయలుదేరి దావీదు దగ్గరకు వచ్చాడు. కవచధారియైన గొప్ప చాంపియన్ ఈకలతో పొదగబడిన బల్లెముతోను, సూర్యకాంతితో మెరయుచున్న శిరస్త్రాణముతోను పడమరనుండి వచ్చాడు. తూర్పునుండి పొడవైన అంగీయు, చెప్పులును ధరించిన ఎర్రటి బుగ్గల యువకుడు వచ్చాడు. అతని చేతిలో మేక వెంట్రుకల వడిసెల ఉంది.[33]

గొల్యాతు దావీదును చూచినప్పుడు అవమానపరచబడినవాడయ్యాడు.

> ఆ ఫిలిష్తీయుడు ... చుట్టు పారచూచి దావీదును కనుగొని, అతడు బాలుడై యెఱ్ఱటివాడును రూపసియునై యుండుట చూచి అతని తృణీకరించెను. ఫిలిష్తీయుడు – "కఱ్ఱ తీసికొని నీవు నా మీదికి వచ్చుచున్నావే, నేను కుక్కనా?" అని దావీదుతో చెప్పి తన దేవతల పేరట దావీదును శపించెను (17:42, 43).

గొల్యాతు దావీదును తన దేవతలైన – దాగోను, బయలు మొదలైనవాటి పేరట శపించి నప్పుడు అతడు చాలా గొప్ప తప్పు చేశాడు. సైనిక పోరునుండి దానినొక దేవతల పోటీగా మార్చాడు! అది "దేవునికి వ్యతిరేకంగా దేవతలుగా" మారిపోయింది.

దావీదును భయపెట్టడానికి గొల్యాతు ప్రయత్నించాడు: "–నా దగ్గరకు రమ్ము, నీ మాంసమును ఆకాశ పక్షులకును భూమృగములకును ఇచ్చివేతునని ఆ ఫిలిష్తీయుడు దావీదుతో" అన్నాడు (17:44).[34] మనం ఎదుర్కొనే సవాలులవలన మనం భయపెట్ట బడతాం కదా? మన మోకాళ్లు బలహీనపడి కొట్టుకొనకుండ ఉన్నట్టయితే, మన గొల్యాతులను మనం ఎదుర్కొగలం.

ఆ పన్నాగం నాపై పనిచేసి ఉండేదే. నా కళేబరంతో పక్షులను పోషిస్తానని ఆ తొమ్మిది అడుగుల ఆరంగుళాల మనిషి నన్ను బెదిరించియుంటే నేను కలత చెంది యుండేవాడనే. భయపడేదానికి బదులు దావీదు, గొల్యాతునే బెదిరించాడు. బైబిల్లోని విశ్వాసపు అతి గొప్పదైన యుక్తి గొల్యాతు బెదిరింపునకు జవాబుగా వచ్చింది.

> దావీదు – నీవు కత్తియు ఈటెయు బల్లెమును ధరించుకొని నా మీదికి వచ్చుచున్నావు

అయితే నీవు తిరస్కరించిన ఇశ్రాయేలీయుల సైన్యములకధిపతియగు యెహోవా పేరట నేను నీమీదికి వచ్చుచున్నాను. ఈ దినమున యెహోవా నిన్ను నా చేతికి అప్పగించును; నేను నిన్ను చంపి నీ తల తెగవేతును;[35] ఇశ్రాయేలీయులలో దేవుడున్నాడని లోక నివాసులందరును తెలిసికొనునట్లు నేను ఈ దినమున ఫలిష్తీయులయొక్క కళేబరములను ఆకాశపక్షులకును భూమృగములకును ఇత్తును. అప్పుడు యెహోవా కత్తిచేతను ఈటెచేతను రక్షించువాడుకాడని యీ దండువారందరు తెలిసికొందురు; యుద్ధము యెహోవాదే; ఆయన మిమ్మును మా చేతికి అప్పగించునని చెప్పెను (17:45–47).

"యుద్ధము యెహోవాదే." లేఖనారంభంలో ఈ భాగాన్ని నీవు అండర్‌లైన్ చేయకున్నట్టయితే, చేయవలసియుంటుంది. దావీదు చిన్న సూత్రంలో జీవించాడు. అతడు రుజువు చేయవలసినదో లేక నష్టపోయేదో ఏదీలేదు. ఎవరిని అతడు ఆకర్షించాలని చేయజూడలేదు. కేవలం అతడు తన దేవుని పక్షాన నిలుస్తున్నాడు. పరలోకమందు దేవుడున్నాడు, విజయం ఆయనకు చెందుతుందని జనులందరు ఎరగాలని అతడు కోరుతున్నాడు.

జీవితంలో నీకు ఎదురయ్యే సవాలుల కొరకు నీవు సిద్ధపడాలని నేను నీకు తెలుపుతున్నాను. ఏదియెలాగున్నా, జీవితంలో ఏదో ఒక సమయంలో మహా గొప్ప బలశాలియైన గొల్యాతులాంటి సమస్యలను ఎదుర్కొన్నప్పుడు, నీకు కలిగియున్న సమస్తము సరిపోనట్టు కనుపించవచ్చు. నీ పరికరాలు చాలనివే. అప్పుడు ప్రాముఖ్యంగా గుర్తు చేసికోవలసియుంది: "యుద్ధము యెహోవాదే"నని! చివరికి నిర్భయంగా జీవించే మార్గం నమ్మకంతో కూడింది–దేవునియందు నమ్మికయుంచు. "విశ్వాసమే విజయమని"[36] మనం పాడతాం. దావీదైతే అలా జీవించాడు.

## నీకు గొల్యాతు ఉంటే, వెంటనే దాన్ని (వానిని) ఎదుర్కో (17:48-51)

దావీదు అయిదు నున్నని రాళ్లను ఏరుకున్న తరువాత, అతడు వెనుదీయలేదు; గొల్యాతును ఎదుర్కొనడానికి పరుగెత్తాడు.

ఆ ఫిలిష్తీయుడు లేచి దావీదును కలియుటకై అతనికి ఎదురుపోగా దావీదు వానిని ఎదుర్కొనుటకు సైన్యముతట్టు త్వరగా పరుగెత్తిపోయి తన సంచిలో చెయ్యివేసి అందులోనుండి రాయి యొకటి తీసి వడిసెలతో విసరి ఆ ఫిలిష్తీయుని నుదుట కొట్టెను. ఆ రాయి వాని నుదురుచొచ్చినందున వాడు నేలను బోర్లపడెను (17:48, 49).

దావీదు తన గొర్రెలు కాచే సంచిలో చేయిపెట్టి, పెద్దగానున్న రాతిని తడవిచూచి, దానిని వెలుపలికి తీసి, తన వడిసెలలో పెట్టి, తన తలచుట్టు గిర గిర తిప్పాడు. వడిసెల బజ్‌మనే శబ్దంతో ప్రారంభించి, తరువాత గర్జన చేసింది. తరువాత – వదలిపెట్టబడింది! దావీదు ఆ రాతిని వదలివేశాడు అది గాలిలో గుండా దూసుకొని పోయి, గొల్యాతుయొక్క నుదుటిని గుచ్చుకుంది. గొల్యాతు నేలపడేసరికి, భూమిమీద దబామనింది.

దావీదు పని యింకా ముగియలేదు. గొల్యాతు కేవలం నిశ్చలంగా ఉండి వుండవచ్చు. మరల దావీదు పరుగెత్తాడు (17:51) పడిపోయిన అతని దేహంవైపు దావీదు మరల పరుగెత్తాడు అతనికి ఖడ్గం లేదు.[37] గనుక గొల్యాతుది తీసికొన్నాడు. ("నీ శిరస్సును తుంచివేసేలా, నీ కత్తిని నేను అప్పుతెచ్చుకోవచ్చా? వందనాలు.") బలవంతమైన ఒక్క "దెబ్బతో" తుంచివేయబడింది.

ప్రదర్శింపబడిన విజయం తెలిపే సందేశం ఏమంటే – అంతిమ విజయం పరిమాణం మీద గాని లేక భౌతికమైన సామర్థ్యం మీద గాని కాక దేవునితో మనకుండే సంబంధాన్ని బట్టి ఆధారపడియుంటుందని బోధిస్తుంది. దీనిని మనం ఎన్నడూ మరువకూడదు! మనం పోరాడవలసిన గొల్యాతు ఉన్నప్పుడు, దాన్ని త్రోసివేయవద్దు అని కూడా ఈ విజయం మనకు బోధిస్తోంది. అనుదినము సవాలును ఎదుర్కోకుండ త్రోసిపుచ్చావంటే, అది యింకో మూడు అడుగుల ఎత్తు పెరుగుతుంది! గతించిపోయే ప్రతిరోజు, ఆ సమస్యను పరిష్కరించుకొనడం కష్టతరం అవుతునే ఉంటుంది. దేవుని సహాయముతో నీవు నీ గొల్యాతులను ఎదుర్కో – వాటిని వెంటనే ఎదిరించు!

## ఒక విజయం మరియొక విజయం కొరకు సిద్ధపరచుతోంది (17:51-54)

దావీదు జీవితమంతటిలో, ఒక విజయం అతనిని మరో దానికొరకు సిద్ధపరచింది. సింహము ఎలుగుబంటిలమీద విజయము ఈ సందర్భం కొరకు అతని సిద్ధపరచాయి. ఈ విజయము అతని మరొక విజయం కొరకు సిద్ధపరచుతుంది. మొదటిగా, దావీదు విజయము ఇశ్రాయేలు సైన్యానికి సహాయపడింది. లిన్ ఆండెర్‌సన్ దీన్ని చెప్పిన తీరు నాకు ఇష్టమైంది: "దావీదు కార్యము సాహసమైనదే గాక, ఇతరులకు వ్యాపించేదై ఉంది."[38]

గొల్యాతును దావీదు హతమార్చిన తరువాత దృశ్యాన్ని నేను ఊహించగలను. అతడు ఫిలిష్తీయుల సైన్యంవెంటబడ్డారు; వారు అక్కడ నిలిచియున్నారు, వారి కన్నులు బయటికి వచ్చాయి, నోళ్లు తెరిచారు. దావీదు మరొక రాతిని తీసికొన్నాడు, తన చేతితో ఎగురవేస్తూ, యిలా కేక వేశాడు, "ఇంకెవరైనా గొల్యాతులున్నారా?[39] ఇంకా నావద్ద నాలుగు రాళ్లున్నాయి!" లేఖనం యిలా అంటుంది, "ఫిలిష్తీయులు తమ శూరుడు చచ్చుట చూచి పారిపోయిరి" (17:51బి).[40] అప్పుడు బహుగా భీతులైన ఇశ్రాయేలీయులు పర్వతం క్రిందికి ప్రవాహం వచ్చినట్టు దిగుతూ, "నాకు ఒక గొల్యాతును ఇవ్వు! నాకు కూడా ఒకడు కావాలని!" కేకలు వేస్తూ వచ్చారట. "అప్పుడు ఇశ్రాయేలువారును యూదా వారును లేచి – జయము జయమని అరచుచు" ఫిలిష్తీయులను తరిమారు (17:52ఎ) దావీదు చూపిన మాదిరి తన తోటి ఇశ్రాయేలీయులను బలపరచింది.

దావీదు విజయం తరువాత జరిగిన యుద్ధాలలో కూడా అతనిని బలపరచింది. 54వ వచనం యిలా అంటుంది, "అయితే దావీదు ఆ ఫిలిష్తీయుని ఆయుధములను తన డేరాలో ఉంచుకొని అతని తలను తీసికొని యెరూషలేమునకు[41] వచ్చెను," అతడు తలను ఇంటికి ఎందుకు తేలేదు? ఇంటిలో పెట్టుకొనడానికి తన తల్లి ఒప్పుకపోవచ్చునని

నేను ఊహించుతున్నాను.[42] ప్రతి రాత్రి దావీదు తన పడకమీదికి వెళ్లకముందు, ఆ ఆయుధములవైపు ఒక సారి కన్నువేసి, "దేవుడు నాకు విజయాన్ని ప్రసాదించాడు, యుద్ధము యెహోవాదే"నని చెప్పియుండవచ్చు. ఉదయమున, సాయంత్రం, అనుదినము దేవునితో నీవు నిలిచియుంటే, నీకు జయము వస్తుందనే గుర్తు చేసేవి తన యొద్ద ఉన్నాయి.

దేవుడు నీకు విజయమిచ్చిన ప్రతిసారి, ఆశ్చర్యకరమైన ఆ సంఘటనల వివరాలు నీ హృదయం మీద చెక్కుకో. ఏ ఒక్క విజయాన్ని కూడా నీవు వ్యర్థం చేసికోకూడదని దేవుడు కోరుతున్నాడు. "నీవు దానిని మరువకు"! అని ఆయన అంటున్నాడు. రానైయున్న పోరాటాలలో నిన్ను బలపరచేది దానికంటె ఎక్కువ ఏదీ ఉండదు!

## ముగింపు

"పరలోకమందున్న మా తండ్రీ, అనేకులు సమస్యలతో సతమతమౌతున్నారు – ఆ సమస్యలు కొన్ని సార్లు ముంచివేస్తున్నట్టున్నాయి. ప్రతి ఒకరితో మీరు ఉండి వారిని బలపరచాలని మేము ప్రార్థిస్తున్నాము. జీవితం మాకు ఎదురుగా తెచ్చే దేనినైనా ఎదుర్కొనగలగడానికి మాలో ప్రతి ఒక్కరికి – మేము చేయగలిగినది యావత్తు చేసేలా సహాయం చేయండి. అయితే, చివరికి మీమీద ఆనుకొనడానికిని, విజయం పొందగలుగుటకును సహాయం చేయండి. మీరు మా పక్షముగా ఉండగా, అసాధ్యమైనదేదియూ లేదని మాకు నేర్పించండి. ప్రతి ఒక్కరిని ప్రత్యేక విధంగా ఆశీర్వదించండి. యేసు నామమున ఆమెన్."

గొల్యాతును ఎదుర్కొనడం ఒంటరిగానే అయ్యుండవచ్చు. యుద్ధ భూమిలో దావీదు ప్రవేశించినప్పుడు, సౌలుగాని, సైన్యంగాని అతనితో లేరు. తన దేవుడు తప్ప – అతడు ఒంటరిగానే నిలిచాడు. గొల్యాతులను ఎదుర్కొనడానికి నీకు దేవుడు కావాలి!

---

## ప్రసంగము - దృశ్య సహాయాలు

**ప్రసంగపు నోట్సు:** ఇది చాలా ఎరుకైన కథయై ఉన్నందున, అసాధారణమైన పంథాను అనుసరించాను. "విశ్వాసమే విజయము," అనే ప్రసంగం చేయడానికి నీకు మెటీరియల్ రెండు పాయింట్లతో: (1) విశ్వాసం దావీదుకు విజయమిచ్చింది. (2) విశ్వాసం నీకు విజయమిస్తుంది అనే దానితో నీవు ఉపయోగింపకోరవచ్చు. అది శక్తివంతమైనదియు – మరియు అవసరమైనదియునైన – సందేశమై ఉంటుంది.

**దృశ్య – సహాయముల నోట్సు:** ఈ పాఠంకొరకు నిజంగా నీవు ఒక ఒడిసెల చేయవలసి యుంటుంది. ఒక షూ టంగ్‌ను రెండు లేసులను కలిపి నీవు చేయవచ్చు. –నీవు కావాలని కోరితే తోలుతోనే దానిని చేయవచ్చు.

ఏవిధంగానైనా, నాకు ఇలాటి తమాషాయైన అనుభవం కావాలనుకుంటే దానిని బయటికి తీసికొనివెళ్లి ప్రయత్నించవచ్చు. ఒకవైపు ఉన్న తాడును నీ వ్రేలికి కట్టుకో

విసిరేటప్పుడు అది పడిపోకుండా ఉంటుంది; నీ చేతిలో ఆ తాడుల్లో మరొకదానిని పట్టుకో, దానిలో ఒక చిన్న రాయిపెట్టు, దాన్ని "ఒక చుట్టు త్రిప్పు."

---

సూచనలు

[1]ఈ పాఠం యొక్క ఒక పేజీ అవుట్ లైన్ ట్రూత్ ఫర్ టుడే (జూన్ 1993, ఆగ్లంలో) 19న ప్రత్యక్షమయ్యింది. ఈ ప్రసంగంలో కన్పించే చాల మెటీరియల్ అనేక రూపాల్లో ప్రత్యక్షమౌతూనే ఉంది. నేను ఒరిజినల్ సోర్సుకు క్రెడిట్ యివ్వలేకపోతున్నాను. [2]ఫిలిష్తీయులతో యుద్ధం కొనసాగేదైయుంది (1 సమూ. 14:52 చూడు) సౌలు వారిని ఓడించినది మొదలుకొని ఇరవై ఏడేండ్ల కాలం దాదాపు ఫిలిష్తీయులతో యుద్ధాలు జరుగుతునే ఉన్నాయి. [3]ఏలా అనే లోయ యూదాకు వాయవ్య దిశగా ఉండేది. ఫిలిష్తీయ మైదానంనుండి, యూదా యొక్క ఎత్తు భూములకు అదే పెద్ద కనుమయై ఉంది. [4]ఒక "మూర" అంటే 18 అంగుళాలు, "జాన" అంటే 5 అంగుళాలు అనుకుందాం. బాస్కెట్ బాల్ ఆడే వారిలో ఎత్తయినవారు 7 అడుగుల పైనుంటారు. నేడు మనుష్యులందరి కంటె ఎత్తయినవాడు ఎనిమిది అడుగుల పైనున్నాడు గొల్యాతు బహు ఎత్తయిన వ్యక్తి! ఫిలిష్తీయులున్న స్థలాల్లో పురావస్తు పరిశోధకులు యింతపెద్ద కళేబరాలను కనుగొన్నారట. [5]కవచాలు, ఆయుధాలను కలిపితే 200 పౌన్లను మించియుంటాయని ఊహించితే అది పిచ్చి ఊహ ఏమీ కానక్కరలేదు. [6] అతని కాళ్లమీద కంచు బిల్లలు కూడా అతికించబడ్డాయి (17:6); అవి కాళ్లను కాపాడతాయి. [7]ప్రత్యేకమైన బాడీ సూట్ తోలుతో చేయబడింది. ఆ తోలు దట్టీకి లోహపు ప్లేట్లు బిగించబడ్డాయి. ఈ కవచం రమారమి మోకాళ్లవరకు వస్తుంది. [8]అయిదువేల షెకెలుల ఇత్తడి (17:5) ఎంతయని నిక్కచ్చిగా చెప్పవీలుపడదు ఎందుకంటే తూకాలు ఆయా దేశాలకు వేరువేరైనవి ఉన్నందున, కొందరు దీనిని రెండువందల పౌన్లుగా అంచనా వేశారు. [9]KJVలో గురిపెట్టిన గురుతు "target" అని ఉంది. [10]8వ ఫుట్ నోట్సు చూడు. ఆరువందల షెకెలులు ఎంత బరువు తూగుతుందో గెస్ చేయడమే (17:7). ఇరవైయైదు పౌన్లు అని కొందరు అంచనా వేస్తారు.

[11]కొంతమంది రచయితలు యితని వయస్సు ఇరవై ఆరంభంలో ఉన్నట్టు సూచించారు. [12]1 సమూ. 16:23తో పోల్చి చూడు. [13]అందంలేని కుమార్తెను తొలగించుకోవాలని కేవలం సౌలు ప్రయత్నించడం లేదు! ఇది శోధన కలిగించే ప్రోద్బలమైయుంది. ఒకడు రాజకుమార్తెను వివాహమాడితే, అతడు రాజ కుటుంబంలో భాగమైయుంటాడు. [14]1 సమూ. 10:23. [15]1 సమూ. 17:11. [16]*The Berkeley Version in Modern English* (Grand Rapids, Mich.: Zondervan, 1960) "నీవు నిజంగా ఎందుకు వచ్చావ్?" అని ఉంది. [17]1 సమూ. 16:6, 7 చూడు. [18]1 సమూ. 17:29 చూడు. [19]సంఘంలో దీన్ని మనం నేర్చుకోవాలి. దుష్టత్వం అనే గొల్యాతులకు మన నిగా అవసరమైనప్పుడు మనలో మనమే కొన్ని సార్లు గుద్దులాడుకొంటూ ఉంటాం. [20]1 సమూ. 16:7 యొక్క సత్యాన్ని ఈ అధ్యాయం ఉదహరించుతుంది.

[21]రోమా 10:17. [22]C.H. Spurgeon, *The Treasury of the Bible*, vol. 1 (Grand Rapids, Mich.: Zondervan, 1968), 660. [23]తరువాత రాజుగా దావీదు అభిషేకింపబడినట్టు సౌలుకు తెలియునని కొందరంటారు – అతడు చంపివేయబడతాడనే ఆలోచనతో గొల్యాతుతో పోరాడడానికి దావీదుకు సౌలు అనుమతించాడు, దానివెంట సౌలు జరిగించిన కార్యాలు, తన ఉద్దేశానికి సరిపోయినవిగా నాకు కన్పించలేదు. ఇంకో ఆలోచన ఏమంటే, దావీదు పట్టుదలతో కోరుతున్నాడు గనుక, సౌలుకు గత్యంతరం లేక చివరికి సమ్మతించాడట! "ఓకే, ఓకే, వెళ్లి ప్రయత్నించు" అన్నట్టు. [24]1 సమూ. 23:21 కూడా చూడు. [25]మూడు "t" లు Lynn Anderson, "Facing Giants" (N.p., n.d.), sound cassette నుండి తీయబడ్డాయి. [26]అవసరమైన కాపుదలనే ధరించలేనప్పుడు, యింకా యుద్ధం ఏమి చేస్తావు అన్నట్టు దావీదును నిరాశపరచడానికి సౌలు తన కవచమును దావీదుకు తొడిగించినట్టు కొందరంటారు. [27]"He assayed to go" అని KJV అంటుంది. [28]1 సమూ. 17:40లోని "కర్ర" తన నడకకు ఉపయోగించేది కావచ్చు. కాపరి కర్ర (KJV). [29]కీర్తన. 23:4 కూడా చూడు. [30]Lynn Anderson, "Facing Giants" (N.p., n.d.), sound cassette నుండి ఈ కథ సేకరించబడింది.

[31]నీళ్లపారుదువల్ల ఈ రాళ్లు గుండ్రంగా చేయబడ్డాయి. అలాటి రాళ్లు గొప్ప సూటిగా విసరగలవై యుంటాయి. [32]ఈ లోయగుండా ప్రవహించే సెలయేరు సంవత్సరంలో ఎక్కువ కాలం ఎండిపోయి ఉంటుంది. [33]ఎలూజివ్ జెట్‌ను కలిసికొనడానికి వచ్చిన మాసివ్ బాంబరుగా ఒకడు చిత్రించాడు. [34]తన దేహాన్ని సమాధి

చేయనీయకుండ అడవి జంతువులకు అది ఆహారమయ్యేలా చేస్తానని గొల్యాతు దావీదును భయపెట్టాడు. [35]కొందరు సువార్తికులు యిలా అంటారు: "నీ తలను ఎంత త్వరగా తుంచి వేస్తానంటే, నీవు తుమ్మేవరకు నీకు అది తెలియకయే ఉంటుంది." [36]ఈ పాఠానికి ముందు Lynn Anderson, "Faith in the Victory" అనే పాట పాడితే బాగుంటుంది. [37]ఇనుముతో చేయబడిన ఆయుధాలకు ఫిలిష్తీయులు ప్రత్యేకాధికారం కలిగియున్నారు (1 సమూ. 13:19–22 గుర్తించు). [38]Lynn Anderson, *Finding the Heart to Go On* (San Bernardino, Calif.: Here's Life Publishers, 1991), 44. [39]ఫిలిష్తీయలో యింకా యితర ఉన్నత దేహులున్నారు (2 సమూ. 21:15–22) వీరు తరువాత జయింపబడ్డారు; యిది దావీదు యొక్క హక్కు లేక సొత్తు (ఈ సందర్భంలో ఇంకొక వ్యక్తిచే చంపబడిన మరియొక శూరునిపేరు – కూడా గొల్యాతు అని గుర్తించాలి. 2 సమూ. 21:19 చూడు). [40]వారి చాంపియన్ పడిపోయినతోడనే ఫిలిష్తీయులు ఇశ్రాయేలీయులకు లోబడి వారికి బానిసత్వం చేయవలసియుంది. ఫిలిష్తీయుల ఘనత అంతటిది!

[41]తాను రాజయ్యేవరకు దావీదు యెరూషలేమును పట్టుకొననందున (2 సమూ. 5:6–10), గొల్యాతు శిరస్సు యెరూషలేమునకు కొని రావడం అనేది తరువాత కొన్ని సంవత్సరాలకు సంభవించిన దానిని ఎదురుచూచినట్టుంది. [42]ఖడ్గము గుడారములో పెట్టబడిన కారణాన (1 సమూ. 21:8, 9), "తన గుడారము" అనేది ప్రత్యక్షగుడారం కాకుండ దావీదుయొక్క వ్యక్తిగతమైన గుడారమైయున్నట్టు కొందరు ఊహించారు. మొదట ఆయుధాలను తన యింటికి కొనిపోయియుండవచ్చు, తరువాత ఇశ్రాయేలీయులను ప్రోత్సహించునట్లు గుడారమునకు వాటిని కానుకగా సమర్పించునట్లు అతని అడిగియుండవచ్చు. "గుడారము" అనే పదాన్ని గమనించు, కొన్ని సార్లు అది "గృహము" అనే భావంతో వినియోగించబడుతుంది (1 సమూ. 13:2; మొదలైనవి.).